సత్యనారాయణ - శతకము

13303

శ్రీ

సత్యనారాయణశతకము.

ఇయ్యది

ముముక్షువులైన భక్తజనులకెల్లఁ బ్రతిదిన పారాయణో
పయోగ్యంబగుటకై భక్తిరస ప్రధానంబుగఁ

బ్రహ్మశ్రీ [illegible] వేంకటకృష్ణ కవివర్యునిచే

రచియింపంబడియె.

మొదటికూర్పు. 2000 ప్రతులు.

కాకినాడ.

స్కేప్ అండు కో, ముద్రాక్షరశాల ముద్రితము.

1911

కాపీరైట్ రిజిస్టరుడు.

వెల పోస్టేజీగాక] [రెండణాలు.

శ్రీరస్తు.

శ్రీహయగ్రీవాయనమః

సత్యనారాయణశతకము

శ్రీరమ్యంబయి భక్తసత్ఫలదమై ♦ చెల్వారు నాద్యాద్రి ల
క్ష్మీరామామణి మందిరంబయి సదా ♦ క్షేమంకరంబై మహిన్
దీరా నన్నగరంబున న్వెలసి ర ♦ క్తిన్ ముక్తిసంధాతవై
యారూఢిన్ వెలుగొందు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా.

శా. నెమ్మిన్ విఘ్నవినాయకుం దలఁచి వా ♦ ణిన్ భక్తిఁ బ్రార్థించి లో
కమ్ముల్ పాలనఁజేయు నీదు పదయు ♦ గ్మమ్మున్ మదిన్నిల్పి నే
మమ్మొప్పన్ భజియింప వాక్ప్రసవదా ♦ మమ్మొక్కటిం గూర్పనా
యమ్మైత్రి తీర్పవె కోర్కె రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 2

శా. శ్రీకళ్యాణగుణాన్వితుండవయి ల ♦ క్ష్మిన్ గూడి వైకుంఠమం
దేకాంతస్థితివీడి భక్తులిడుక ♦ య్యన్ శ్రద్ధనాలింపఁగా
వీక న్సన్నిహితాత్మకన్నవరపృ ♦ థ్వీభృత్కటిన్ వెల్గు ర
త్నాకల్పద్రుమమీవ రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 3

మ. త్రిజగత్పావనమూర్తివై భవభయో ♦ ద్రేకంబువారించి భ
క్తజనాళిన్మనుపంగ సంతతము స ♦ త్కారుణ్యపాథోధివై
సుజనారాధ్యుఁడవై విరాట్టువనఁగా ♦ శోభిల్లెదీవేకదా
యజరుద్రార్చితపాద రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 4

మ. అనయంబీవిలవేల్పువై కలియుగం ♦ బందున్ జనవ్రాత మెం
దున నేలీలల నిన్నుగొల్చినను సం ♦ తోషింపుచు న్వారు ము
క్తినిఁ జెందన్ గరుణింపవే యటులఁ సం ♦ ప్రీతిన్భజింతు న్జగ
జ్జనకా! కావవెనన్ను రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 5

శా. శ్రీమత్కౌస్తుభవక్ష చారుతరరా ♦ జీవాక్ష వాణీశసు
త్రామాధ్యక్ష సదాబుధప్రకరసం ♦ రక్షా సురారాతిశి
క్షా మౌనీంద్రహృదంబుజాతజగద ♦ క్షా కుక్షిలోకత్రయా
శ్యామాంగా శ్రితపక్ష రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 6

మ. పుడమిన్ బిడ్డలులేనివారు విలస ♦ ద్భోగార్థులున్ గల్మిబొం
పడరన్ గోరినవారు రోగులు మిమున్ ♦ భావించి యెన్నెన్నియో
ముడుపుల్ దీర్చి యభీష్టసిద్ధిఁగనరే ♦ పూన్కిన్మిమున్గొల్చినన్
జనులున్ ధన్యులుగారె రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 7

మ. పాలుపాగోధుమపిండి శర్కరఘృతం ♦ బున్ బాలుద్రాక్షాదిస
త్ఫలముల్ గూర్చి రచించిమించిన ప్రసా ♦ దంబున్నివేదించి యం
దలి శేషంబుభుజించు ధన్యులకును ♦ ద్యత్కామితార్థంబులి
చ్చలునీవిచ్చెదవయ్య రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 8

మ. రవిగర్భంబునఁదీక్ష్ణదీప్తి ననినా ♦ ర్యస్ఫూర్తి నీవగ్నివై
వివిధోద్యద్ధవళప్రరోచులను భా ♦ వింపంగ శీతాంశువై
భువిఁ బెంపారు వసంతప్రాజ్మ లయసం ♦ భూతానిలం బీవయై
యవలంఘ్యప్రభనొప్పు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 9

మ. అరయంగన్బరమాణువు ల్మొదలు బ్ర ♦ హ్మాండంబు నందంతటన్
బరమాత్ముండవు నీవయై మఱియుజీ ♦ వాత్ముండవున్నీవయై

పరగన్సర్వచరాచరంబుల న్వశం ♦ బొన్నింపఁద్రుంపంగ నీ
శ్వర! నీ కేతగునయ్య రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 10

శా. కోపంబయ్య కృతాపరాధునని నీ ♦ కున్నాపయిన్ గోర్కులు
దీపింపన్ దురహంకృతిన్మెలఁగి నే ♦ దీనుండనై తిన్గదా
నీపాదంబులె నమ్మియున్నవాను మ ♦ న్నింపన్ దగున్వేగ మి
చ్ఛాపారీణతఁ దేర్చి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 11

మ. ధరమూర్తిత్రియలీలఁ జీవులకు నా ♦ ధారంబుగా జ్ఞానమీ
శ్వరుఁ డిచ్ఛామయశక్తిబ్రహ్మయు గ్రియా ♦ శక్తిచ్యుతుండౌటను
స్థిరతన్వర్థిల తేజసంబులు త్రిశ ♦ క్తిప్రాభవస్ఫూర్తి శ్రీ
హరి! నీసత్కృపవేత రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 12

మ. సముదోద్రేకుఁడనై సదావిషయవాం ♦ ఛన్ నే దయాసత్యశౌ
చము లేకోశమునందు లేని యతినీ ♦ చశ్రీ నిసేవించిద్రి
వ్యమునార్జింపఁగఁ గోరుచుంటిఁగదదే ♦ వా! దీనుఁడ న్నన్ను నె
య్యమునన్ బ్రోవవిదేమి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 13

మ. అతికౌటిల్యయుతుండు దుష్కృతియుఁగా ♦ ద్యసౌఖ్యముంగోరెబా
ధితుఁడై "చేరెది చంకదుష్టు శరణా ♦ ర్థిన్ గావవే" యంచునిన్
బ్రతిమాలన్ గృపఁజూతువా యతనిదే ♦ వా భక్తినిన్గొల్చునా
చతురుం గాచెదవయ్య రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 14

శా. పారావారమహానినాదమునభో ♦ భాగార్కతారాబ్జవి
స్తారాంశుప్రభలున్ దవానలముజం ♦ ఝామారుతస్ఫూర్తిసం
సారాంధంబునఁగూలియున్న జనులెం ♦ చన్ లేకనీవేయటం
చౌరా దుర్గతినుండి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 15

శా. స్ఫోటన్ తక్కులు రానిపిచ్చుక యిలం ♦ గూలంగదాని న్మహో
ద్ధాటిన్ జంపఁగ మూఁగుఁగాకులు మగి ♦ ద్దల్ నీవు రక్షించుపె
న్గూటిన్నాబసియున్నగతిన్బడిన స ♦ న్నుం దేర్చినాడైనయా
రాటంబున్ దొలఁగింపు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 16

శా. ఏలీలన్ దయగల్గునాపయిని నీ ♦ కేలీలనీమోహపుం
జాలంబుల్విడఁజాలుమ స్వనరుజా ♦ సంపీడితుండన్ గదా
యాలింపందగునయ్య నామొఱలునే ♦ నార్తుండ నన్ బ్రోవనీ
జాలంబేలమహాత్మ రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 17

మ. అనయంబున్ గరుణామయుండవయి జీ ♦ వాళిన్ సృజింజేయఁబా
వన! మూర్తిత్రయలీలనొప్పవె మనో ♦ వాక్కాయవిస్ఫూర్తినే
మసజ్ఞానంబుమనంబు వాక్కు క్రియకా ♦ యంబిచ్చిగాలోకరం
జనమున్ గొల్చెదనయ్య రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 18

మ. అలరన్ భార్యయుభర్తనాఁగలసి సౌ ♦ ఖ్యంబందుచున్ గష్టముం
దెలమిన్బాయకయుండు చందమునని ♦ న్నీనమ్మివాఙ్మానసం
బుల సంయోగముఁగల్గి వర్తిలెడున ♦ త్యౌజ్జ్వల్యం డౌసత్యవ్రతో
జ్జ్వలుఁడై భాసిలుచుండు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 19

శా. కోర్కుల్ దీరఁగ మానసంబునకువా ♦ క్కున్ బార్యఁగాఁజేసి సం
పర్కంబున్ దొలఁగింపకుండుటయె పెం ♦ పౌసత్యమారీతిఁగాఁ
దర్కింపంగమనంబు వాక్సతిఁగను ♦ ద్యల్లీలఁగల్పించుటో
యర్కాభా ఋతమంత్రము రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 20

మ. ఋతమున్ సత్యముఁగూడి యార్జవమగున్ ♦ గ్రీడింపఁదద్వంద్వసం
గతినీదివ్యకటాక్షభోగియయి వే ♦ డ్కన్ వర్ధిలున్ సంతతో
న్నతులన్ బూరుషుఁ డాతఁడంతమునఁగా ♦ నందఘ్నుఁడై నీపదం
బతిమోదంబునుజెందు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 21

మ. నతులై సత్యముఁ బల్కువారియెడల ♦ న్నారాయణుండుండునీ
క్షితిసత్యవ్రతమాచరింతు రనుచే ♦ శ్రీసత్యనారాయణ
వ్రతమాదుష్టు లసత్యలీల నినుసం ♦ భావింపఁగార్యంబెయ్యా
యతపాపాత్ములువారు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 22

మ. పరగన్ జీవుఁడు దేహమన్ రథమునై ♦ వాఙ్మానసద్వంద్వమన్
దురగంబుల్సమభంగి వర్తిలినసం ♦ తోషంబుఁగాఁజేరుశ్రీ

హానిన్ నిన్నున్ విషమప్రవృత్తిఁ బఱితుం ♦ దై జన్మజన్మంబులం
దనియన్ దుఃఖముఁ జెందు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 23

శా. కన్నుల్ గ్రమ్ముసుసు పిల్లిపాల్గుడుచుచున్ ♦ గాంచంగ లేరెవ్వరం
చున్నానాగతుల న్నెలంగుపటుల ♦ న్నాలోకహానిర్మగ్నులై
కన్నుల్ గ్రమ్ముసిచరింతురిసాక్షులెట నీ ♦ కన్న న్మహిన్నల్లరో
యన్నా కర్మలకెల్ల రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 24

మ. సనలన్ వార్ధి సుధన్ గ్రహించునహులై ♦ స్సన్ సముద్రంబందునీ
గుణపుష్పామృతమున్ గ్రహించుబుధుల ♦ ఖుదిప్రభానాధ్యులై
కన గ్నేపదపంకజద్వయము సౌ ♦ ఖ్యంబవ్యయానందమున్
జనలోకైకశరణ్య రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 25

శా. సీమీాదన్మదినిల్పి నిశ్చలతని ♦ న్నేభక్తిసర్చించినీ
నామంబున్ భజియింప నొక్కక్షణమై ♦ సన్మోకసామ్రాజ్యమి
చ్చాప్రూత్రింబుపఁగల్గు నైనవిషయే ♦ చ్ఛన్మాఖ్యలజ్ఞానులై
స్వామీకొల్వరునిన్ను రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 26

శా. ధామాలోకన శృంఖలాన్వితభవం ♦ బన్పంజరంబందునన్
గామక్రోధముఖారి పక్షమొప్పుపున్ ♦ గాపుండఁగాఁజేసియీ
భూమిన్బంధనఁజేసియుంటివి శుకం ♦ బుంబోలెనన్ బ్రోవుమో
స్వామీబీగముఁదీసి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 27

మ. విదితస్ఫూర్తి నుతించి యెల్లరముఖ ♦ ప్రీతిన్ ఘటింపంగనా
యెదఁగస్తప్పికళత్రమయ్యు గణికా ♦ వృత్తిన్ గటాజిహ్వస
మ్మదమారిన్ వ్యభిచారిలీలల ధనం ♦ బున్గూర్పఁగాఁజూచునో
సదయా! యీగతిఁబాపు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 28

శా. దేహంబందనురక్తి నింద్రియములుద్దీపింప మోహాంధులై
బాహాటంబుఁగ సంచరింపుచు నినున్ ♦ బాటింప కెన్నెన్ని యో
ద్రోహంబుల్ప్రచరించినైనఁ దమకో ♦ ర్కుల్ దీర్పఁగాఁజూడగే
యాహా మూర్ఖజనాళి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 29

మ. పరదేశంబుల సంచరించుతఱి రు ♦ గ్బాధందునా డబ్ధిఁబోఁ
దరణింజేరి ప్రయాణమానెడల ని ♦ ద్రిమ్మగ్గియున్నప్పుడున్
శరణం బెవ్వరునీవకాక పరమే ♦ శా దీనుఁడన్నన్నునే
సరణిం బ్రోచెదొ నీవు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 30

శా. కేలన్ స్వప్నములందు భోగములసం ♦ ప్రీతిం గనంజేయు ను
ద్వేలావస్థలఁ జొక్కి జీవుఁడహహా ♦ తెల్వొందివానింగనం
జాలం డావిధి నస్థిరంబులగు చం ♦ చద్భోగముల్నమ్మినే
జాలిం దూలుచునుంటి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 31

మ. తనుసౌఖ్యప్రవవార్ధి మాల్మియయుచి ♦ త్త్వంబొప్పజీవుంశుమిం
చినమాయాతమసంబున న్విషయపీ ♦ చీసంహతిన్ దోఁగు నీ
ఘృణిచిజ్జ్యోతినిఁ జూపి దారి తెలియం ♦ గాఁజేసి నీ చెంతకున్
జను దేరన్గరుణింపు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 31

శా. ప్రాప్తంబెంతయొయుంతెకాక కలుము ♦ ల్వాటిల్లునేకోరినన్
దృష్టంబెందక పెందురాశలఁ గటా ♦ దేహేంద్రియోల్లాసినై
గుప్తప్రక్షిప్రియభోగకాంక్షలను సం ♦ క్షోభించు నద్రోహ్వచుమో
సప్రాశ్వప్రతిమాన రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 33

మ. పనలున్ కేయిఁ బరాంగనారతినెద ♦ న్బావించెదన్గానినేఁ
బ్రివరాఖ్యుండనుగా నసత్యములసం ♦ భాషించెదన్గానియు
త్సవముం జెందఁగ నాడితప్పనిహరి ♦ శ్చంద్రుండనేఁగానహా
యవినీతుండను నేను రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 34

శా. తీరంబందుననిల్చి భంగములయు ♦ ద్రేకంబువాయుంగఁ ద
త్పారావారమునందు స్నానమొనరిం ♦ పన్వేచునట్లేను సం
సారాబ్ధిన్విషయోర్మికల్గడచి యే ♦ చందంబునన్ బుణ్యసం
చారా! చేరుదు నిన్ను రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 35

మ. అకటా! దుర్విషయప్రవృత్తి మనమ ♦ త్యంతంబు దర్వ్యాప్తికు
త్సుకతన్ జంచలవృత్తిచే వెరవులన్ ♦ శోధింపుచుండంగవా

క్కకలంకాకృతి నిన్ను వేడిననుకా ♦ ర్యంబేమనోద్వృత్తిర
క్షక! యెట్లాపుదువయ్య రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 36

మ. చలచిత్తుండదయేషణంబులను పా ♦ శంబుల్ననుంగట్టనా
శలకున్లోనయి తిట్టికొట్టిననుకో ♦ సంబింతయుంలేకవ
రిలుచుంటిన్గద యేవిధంబుననునా ♦ దీనస్థితిన్బాపెదో
జలజాక్షా! కృపజూచి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 37

మ. కమనీయేంద్రియయోధ సంభరితభో ♦ గస్ఫూర్తిజీవప్రభుం
డమితాభీష్టములన్మనంబు సచివుం ♦ డౌటన్నవద్వారదు
ర్గముఁబాలింపుచు నంతరంగరిపువ ♦ ర్గంబున్జయింపంగదా
ర్ఢ్యములేకన్మరపిల్లు రత్నగిరివా ♦ సాసత్యనారాయణా. 38

శా. బాలుండాపదఁ దల్లిఁదండ్రిలనెద ♦ న్భావించిరంజిల్లఁడే
వాలాయంబుఁగ సర్వజీవులకుదే ♦ వా! తల్లియుందండ్రియుం
మేలుంగల్గఁగఁజేయ నీవభవరు ♦ క్పీడన్ దూలంగిరంచినా
జాలిన్బాపగదయ్య రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 39

శా. హేయంబై బహుదుఃఖపూరితమునై ♦ యేహాందుసంసారమం
దేయున్నన్మదినీపయి న్నిలిపెవ ♦ ర్తింపంగ దేహేంద్రియ
వ్యాయామంబులొనర్చు నీకొరకెవం ♦ డాతండె యెంద్రైననీ
సాయుజ్యంబునుఁగాంచు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 40

శా. దేవా! లోనడంగునాయనల ము ♦ ద్దీపించి వాతాహతిన్
భావింపన్వెలికుబ్బుచు న్బహుముఖ ♦ వ్యాప్తిన్గ్రహించాక్రియన్
జీవుండీతనువందడంగియును ర్తా ♦ జిల్లున్సదా యింద్రియ
వ్యావృత్తిన్విషయేచ్ఛ రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 41

మ. అతిభాగ్యోన్నతి జీవుఁడింద్రియవశుం ♦ డై మత్తతన్నిన్నుదు
ర్మతియైయేమరిదీనుఁడౌచుఁ దమిమీ ♦ రంగన్ దరిద్రస్థితిన్
గతినీవేయనివేఁడు నైననతనిం ♦ గాపాడెదా దేవ! యా
యతవాల్లభ్యమొసంగి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 42

మ. అరిషడ్వర్గము నేషణాత్రయముమి ♦ థ్యాభోగ దీప్తేంద్రియో
త్కరమున్ బూన్కి నతిక్రమించిననిను ♦ గాంచందలంచాననన్
గరుణాస్నివు వసించియున్న గిరియె ♦ క్కన్నెట్లు గల్పింపవే
హరి! నీభక్తుల కెల్ల రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 43

మ. దివమందర్కరుచిప్రభావ మిలను ♦ ద్దీపింపఁగాఁజేసి న
స్తువిశేషంబులఁజూప నెమ్మనమునం ♦ దున్ వృత్తులుప్పొంగిను
త్సవలీలన్ జరియించి శాంతిఁగొనిని ♦ దగ్రింపొన్కు చుస్ఫక్తిరం
జననిన్నే మరియుంటి రత్నగిరివా ♦ సాసత్యనారాయణా. 44

మ. జనుఁడేలీల ననేకభార్యలను చం ♦ చల్లీలఁజేపట్టి వె
స్కనుపెన్గొయ్యిఁగముందునుయ్యిగనుది ♦ గ్భ్రాంతిన్మనుంగాపిషన్
మనమీయింద్రియసంగతిన్ దవిలిఁపేర్ ♦ మన్నిడఁగాలేక నో
యనఘా! నిన్గనకుండె రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 45

మ. క్షితిపీక్షించెదువస్తుజాలమున ద్ర ♦ ష్టిందేనిపై నిల్పును
న్నతిఁగాన్పించునదే యికేదియునుగా ♦ నన్ రాదు నీపై నిశ్రీ
పతి! లక్ష్యంబుదృఢంబుఁగానిలుపు నె ♦ న్నండాతఁడేసౌఖ్యమా
యతపుణ్యుండయికాంచు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 46

మ. సమతన్భిన్నవిచిత్రవర్ణ మయకా ♦ చఃపుంజమఖ్యస్థ దీ
పముభిన్నాకృతులం గనంబడెడుతే ♦ న న్నిన్ని నెవ్వారలే
క్రమమీక్షించిన వారికాక్రమముఁగాఁ ♦ గాన్పింతువో దేవ నె
య్యమునన్బ్రోవుమునన్ను రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 47

మ. తెలియన్భార్యను కల్మికై పడఁపూక ♦ త్తైన్ జేయునీచాధముం
డలయుందుర్గతినట్లు దుర్విషయవాం ♦ ఛాయత్తమై జిహ్వచా
చలవృత్తిన్గొననూరకుండు మదికే ♦ చందంబునన్ శాంతిసౌ
ఖ్యలసద్భోగములబ్బు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 48

మ. అరయన్ బెన్మృగయుండునామదిభవో ♦ గ్రారణ్యమందింద్రియో
త్కరకుంజంబులమధ్యడాగి యెరగాఁ ♦ గన్ జహ్వనేర్పర్చిత

ద్గురువాగ్జృంభణకోఁపు సాధుజనసం ♦ దోహంబు బాధించు నీ
శ్వర! శిక్షింపవిదేమి రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 49

మ. ధరణిన్ బుద్బుదదేహమందుఁ దమిన ♦ ద్యస్వాస్థ్యముంగోరి ము
ష్కరులై డాంబికులెల్లఁ ద మ్మొరులుమె ♦ చ్చంగా నహంభావదు
స్తరగర్వోన్నతిఁ దిర్గుచుందురు సమ ♦ త్సాహంబునన్ వారిసం
హరణవ్యాపవెనాకు రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 50

శా. హింసాపూరితజన్మమెత్తి క్రిమిలా ♦ గేహాద్రినన్ రక్తసి
గ్మాంసస్నాయ్వస్థితదేహాన్నై విపులసం ♦ కంబందునన్ బొర్లెదన్
గంసారాతి! కృపాకలప్రభలెసం ♦ గన్నారఁజూపించవే
సంసారంబుఁ దరింప రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 51

శా. ఓ నైకుంఠపురీశ! ఘోరభవసం ♦ యోగంబుచేస్రుక్కడన్
రావే నామొఱ లాలకింపఁగదవే ♦ రక్షామహోర్వీజమా!
నీవే సర్వశరణ్యమూర్తివి కదా ♦ నీవాఁడ నేఁగాన యీ
శా! విశ్వంభర! నాకు రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 52

శా. ఆలీలన్ గజరాజు మున్స్మరించే ♦ నార్తిన్నినున్వేడఁగా
శ్రీలీలాకలితుండవయ్యుఁ గరి ర ♦ క్షింపం గటాక్షింపవే
యోలిం గామముఖారినక్రములు న ♦ న్నో రక్షకా! పట్టిఁ గు
య్యాలింపన్ దయరాద రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 53

మ. నిలువన్ జోటొదవంగఁ గూర్చొనుటకై ♦ నెమ్మిస్థలంపూనుఁ జం
చలత న్వొండిఁ బరుండఁగాఁ దివురు న్వే ♦ చ్చన్ రంజలంగోరు ను
జ్వలలీలన్ భవవార్ధి నామది దురా ♦ శావీచికశ్రేణి ని
ట్టల్లయుం దేర్పవెదాని రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 54

మ. అలర న్నీపదభక్తి నాఁదరణపై ♦ సత్యంత దుఃఖోర్మికా
వళి దారాది త్రియేషణాంబుచర సం ♦ బంధుండనై చిక్కిలిన్
నిలువన్ లేను భవాబ్ధి మాల్మినగుచు ♦ న్నెమ్మిన్ దెరల్పంగనో
జలజాక్షా! కృపఁజూపు రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 55

మ. కలయన్ గర్మవిపాకలబ్ధ భవమో ♦ గనుష్యార్తి మిథ్యాలస
త్కలనాహూతి జరించుచున్ ద్రుణజలా ♦ కన్యాయరీతి న్ఘనం
బులనెన్నోకడతేరె డస్సితినహో ♦ పోవంగదే జన్మము
చ్చులులేకుండఁగఁజేసి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 56

శా. కాలంబల్పము భోగముల్చలనము ♦ లాయుంబు నాపాయ మి
ట్లాలీలల్పరికించ స్వప్నఫలముల్ ♦ సత్యంబునీవే కదా
ఏలా మాయ మునుంగఁజేసి యిటు ♦ న్నేలా గ్రొందోదేవ! నన్
బాలింపట్టకుమయ్య రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 57

శా. మూఢన్ రాజనుహత్త్య దీనునినమున్ ♦ శుద్ధాంత కాంతాజన
క్రీడాలోలుఁడనైతి దేవనిరతిన్ ♦ గ్రామానుబంధంబులన్
శిష్టంబాలకు నిమ్మనేమఱచితి ♦ న్వీక్షించి నీవింక యే
జాడన్ బ్రోచెదొ నన్ను రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 58

శా. బాలత్వంబున బాల్యచాపలముచే ♦ భ్రాంతుండనై యౌవనం
బాలీల న్మరతేచ్ఛలన్మునిఁగి కాం ♦ తాలింగితాంగుండనై
పాపంజేసితి దుష్కృత్యంబులు మహా ♦ పాపిన్విసర్జించె నా
యఘౌఘంబులిఁకైన రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 59

మ. జననీగర్భమునందుఁ జొచ్చి నవమా ♦ సంబుల్కారాగృహవా
హానిఁబొర్లాడి శరీరముం గొనుచునే ♦ వేవేల్వడంజేయ నిం
పున జన్మించితి నట్టి గర్భనరకం ♦ బున్బాపవేదుఃఖభం
జన నాకెవ్వరికింక రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 60

మ. భవముల్కల్గనుఁజేయుచున్ బ్రకృతియే ♦ పరికించి గర్భానుబం
ధవిశేషంబుల నొందఁజేసెదవొ మా ♦ దంబార్తిని బ్రాకృతుం
డవునీకట్టి వినోదమేల కొనియా ♦ డన్ శక్యమే నీమహా
త్త్వపలీలల్గణుతించి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 61

మ. అనయంబు న్వసనేమల న్విమలస ♦ త్యానంద విజ్ఞానవా
హినిరంజిల్లుచు యోగమార్గముల మా ♦ సీంద్రుల్ నినుంగాంచి కే

ఘనమాయావృతచిత్తుఁడన్ జడుఁడను ♦ దుర్వార్యాంధుఁడన్ భక్తిరం
జన నిన్నే విధిఁ గాంతు రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 62

శా. ఇందార్కాయితదృష్టి కృపారసము వ ♦ ర్షింపన్ జలస్ఫూర్తినా
చందార్కాంతిఁ గౌముదీకళల మ ♦ చ్చాన్ జల్వఁగొల్పంగని
ష్యందప్రభన్ రవిహాసిని తెల్పఁ దే ♦ జం భాతిం బోయునన్
సాంద్రశ్రీజ్యోతిఁ గన రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 63

శా. దేవా! తావకనామసంస్మరణచే ♦ దీపించు భక్తాళికి
నావేశంబున బ్రోచుచుందు తిరుగన్ ♦ తండ్రీ! చిద్విహారా! నినున్
భావింపంజాలమైన చంచలుఁడ న ♦ ప్రార్థింప నిర్భీతినా
నా వాల్లభ్యమొసంగి రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 64

శా. శక్తి స్వార్థపరాయణుల్ విషయవాం ♦ ఛాలోలచిత్తాత్ములై
ముక్తింజెందరె యోగులెల్ల భవము ♦ న్నిర్జించి దాటించి నీ
భక్తిన్ తారకపరాయణత్వమును జూ ♦ పన్నేర్చిన సన్మనో
సక్తిన్ దరిఁజేర్చు రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 65

మ. పినుమీఁద పుణ్యము సర్వసారసముగా ♦ శ్రీ ముఖ్యదానాల్ లక్షింప
నగ నా జీవుని పూర్వజన్మకృతపా ♦ పవ్రాతంబు కీలాగు వెం
టనె జన్మింపఁగఁ జేయదే భ్రమితకే ♦ టన్యాయనీతి ప్రగ
జ్జనకా కావవె నన్ను రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 66

మ. అనిలంబుండనలాంబుమూర్తి వివి ♦ ధ్యాత్మల్ జగమ్ములంగ సేకదా
సకలాంతస్థితిఁ బ్రసిద్ధి కాలమున ♦ సర్వేశ వెల్గొందుమున్
బ్రికలంబై నిను దయించి నే కనుగ ♦ జ్ఞానాత్మ నిన్ బ్రోవు స
త్సంకలాహాలిపనీవ రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 67

మ. ఘనమాయాటవిలోనఁ జిక్కి కనఁగ ♦ జ్ఞానాంధక
జనుమ సార్గమ్ముఁ గాంచలేకయుల నం ♦ నాగ్రిగ్నేకాం
దునఁ సేఁగూలితి నెల్లవంగఁ దెంచవే ♦ దోమాపనాను జగ
జ్జనకా! దిక్కెవరయ్య రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 68

శా. చేరన్ గోరెద నీపదాబ్జయుగళిన్ ♦ జిత్తంబులో నేఁబవల్
దూరీభూత సమస్తపాపనికరా! ♦ దుర్గర్వ సంహారకా!
కారుణ్యాకర! దేవదేవ! నరభ ♦ క్తత్రాణ! సత్కీర్తివి
స్తారా! నన్గృపఁజూడు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 69

మ. తలిదండ్రుల్సతిపుత్రబంధులు సుహృ ♦ ద్వర్గంబుఁ బ్రేమానుబం
ధలతాశ్రేణులఁ జిక్కఁబెట్టెద రని ♦ త్యంబైన యీదేహమం
దలరన్ జీవుఁడు దానివీడ నొక్కఁడై ♦ సన్నిల్లుఁ జేచెంత ని
చ్చలు నీవేకద దిక్కు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 70

మ. తొలుతన్ గాఢనిశీథమందలఁ ఖ ♦ ద్యోతప్రకాశమ్ములై తెన్
జలదాంతర్గత చంచలాలత వికా ♦ సస్ఫూర్తి నీమాయ హాక్రో
ష్ఠిల భోగంబులు కాంక్షఁగోల్పి కతన ♦ జ్ఞానంబుఁగల్పించుఁజం
చలములౌనని నమ్మ రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 71

శా. కేలంచున్ దివసంబులం బ్రకృతిపా ♦ రీణాత్మకంబైన జీ
వాళిన్ గంటిని తెప్పకాచుగతి నా ♦ హా హానిరాకుండ నీ
వాలిన్బాలన సేయుచుంటివిక దా ♦ యో దేవ సన్బోధ నీ
జాలంబేల మహాత్మ రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 72

మ. ప్రకటస్థావరజంగమాద్యఖిల జీ ♦ వవ్రాతమున్ లోకర
క్షక! మేల్కొల్పుటఁబెంచి నిద్దురమునుం ♦ గన్ జేయు జేసాక్షి సృ
ష్టిక సంరక్షణకున్ లయంబునకు వా ♦ సిన్ గర్తవీవేయనన్
సకలామ్నాయవిహార! రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 73

శా. నీయాజ్ఞన్ దివి సూర్యచంద్రులలరున్ ♦ నీరాకరం బెప్పుడి
చ్చాయత్తంబయి మేరమీరదనిలుం ♦ డశ్రాంతము న్వీచెడున్,
నీ యత్యద్భుతమౌ మహాత్మ్యమును వ ♦ ర్ణింపంగ శక్యంబె దే
వా! యధ్యాత్మకరూప! రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 74

మ. అనఘా! భూతమయస్వరూప! త్రిగుణా ♦ త్మా! సిద్ధసంకల్ప! పా
వన! మే నుబ్బుచుఁ బుల్కరింప నురుబా ♦ ష్పశ్రేణిజాల్వార నే

కనులారన్నినుగాంచు వైభవముఁ గ ♦ ల్గంజేయవే భక్తరం
జన! యాపన్నశరణ్య! రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 75

శా. అజ్ఞానాంధతమఃపతంగ! పరమా ♦ త్మా! యోగిహృద్గమ్య! నీ
ప్రజ్ఞ న్సన్నుతిసేయశక్యమె జగ ♦ ద్బాహ్యాంతరోల్లాస! నీ
తిష్ఠంజేసి భవత్ప్రకాశమున కో ♦ దేవా! ననున్ జేర్చు ది
వ్యజ్ఞానంబునొసంగి రత్నగిరివా ♦ నా సత్యనారాయణా. 76

మ. గోనబాపెస్వర దూర్జితంబగుటచేఁ ♦ గూలంకషంబైన వా
హినితీరోన్నతవృక్షపాతమున నెం ♦ తేఁగల్గుచండంబునా
మన మీయేషణకూట దుర్విషయసం ♦ పాతంబుచేఁగల్గు నో
యనఘా! తేర్పవెదాని రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 77

శా. నిత్యానందమయస్వరూప! భువనాసీకావనా! నీదుసాం
గత్యంబుంగనినట్టివారలను మో ♦ క్షంబిచ్చిరక్షించెదీ
వత్యంతంబు నినున్భజించెద ననం ♦ తా! యోగతిన్ బ్రోచెదో
సత్యస్ఫూర్జితఖేల! రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 78

మ. కలుషోద్గాంచితయష్టమట్టు లిహసౌ ♦ ఖ్యంబుల్వితల్యూర్కొశ్రవా
టిలఁజందుర్గిం డమృతంబొసంగి బుధకో ♦ టిన్ బెంచురీతి న్మహో
జ్వల! నీనామసుధారసాప్తి ననుఁబెం ♦ చన్వేఁడెదన్భక్తవ
త్సల! విజ్ఞానవినోద! రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 79

శా. రాగద్వేషరుజల్లనింప బహుదు ♦ ర్గర్వప్రలాపంబులన్
భోగాపథ్యభవస్మరార్తిని జ్వరం ♦ బున్గల్గె నట్లోర్చెదన్
భోగాభ్యంతర! నీపదాంబుజసుధా ♦ పూరంబుచేమాన్పవే
జాగున్సేయకవాని రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 80

శా. ఘోరంబౌవలఁబన్ని యాత్మభవతం ♦ తుశ్రేణిదాఁజిక్కకే
చేరన్బుర్వులఁబట్టు సాలిపురుగో ♦ శ్రీశా! త్వదీయోగ్రమా
యారజ్జుప్రకరప్రభూతభవజా ♦ లాంతర్నిబద్ధుండ వే
వా! రక్షింపవెనన్ను రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 81

మ. తెరపై నిల్పిన తోలుబొమ్మలను ప్రీ ♦ తిన్ బట్టి యాడించున
ట్లరయన్ జీవులనెల్ల నీప్రకృతిని ♦ త్యంతంబుఁ గల్పించుచున్
వరలంగొల్పుచు సంహరించుటలు దే ♦ వా! నీవిలాసంబు లీ
శ్వర! నిన్నెన్నఁదరంబె రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 82

శా. జ్ఞానంబేదిచరింప దుష్పథములి ♦ చ్ఛాలీల నే నెప్పుడున్
మానాథా! స్వకృతాపరాధమెు భవ ♦ న్మాహాత్మ్యమోగాని యెం
చేనాకున్ననకంటకంబు సెలద్యై ♦ హింసింపుచుండెన్ గటా!
ఆనందంబు ఘటింపు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 83

మ. తలపన్ నారదివాఁ డనేకవిధతం ♦ త్రిస్ఫూర్తిఁ జిత్రింపున
స్థలఁజూపించుచు మాయఁజేయుగతి నెం ♦ తో వేడ్కఁ గల్గించి చిం
తిల్లఁగాఁజేసె డెలుంగఁజాలరుకదా ♦ నీమాయలన్ దేవ! చిం
చల్లీలాహాముకోటి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 84

శా. దేవా! దుర్విషయోర్మికాహతి భవా ♦ బ్ధిన్నాదుచిత్తంబు స
ద్భావా! తీరనికర్మసూత్రములచే ♦ బంధించుటన్ గూలియున్
భావించున్భవదంఘ్రిలందఱియఁ డెం ♦ పన్ రాదె బంధంబులీ
శా! వేదాంతనివేశ! రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 85

మ. తొలుతన్ జిల్కనుజేర్చి పంజరమునం ♦ దున్ రామ! రామా! యటం
చెలమిన్ బల్కఁగఁజేయు చందమున నీ ♦ స్విఘ్నసంసారమం
దలయన్ జేసియు నీదునామమును నే ♦ సత్యంతమున్ బల్కఁగాఁ
జలమా సల్పవిదేమి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 86

శా. చేరున్బాలుఁడు తల్లిదండ్రులన్న్ రం ♦ జింపన్వారి "లోబూచివాఁ
డా! రారా!" యనఁ బెన్భయంబుఁగను నా ♦ హా! మూర్ఖుఁడై సిమ్మటన్
క్రూరుండౌయముఁ డెల్లజేయునన సం ♦ కోచింపఁ డీఘోరసద్మ :
సారప్రేమ నతంచు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 87

మ. ఘనమాయాంబు విక్షిప్తమౌచు విషయ ♦ గ్రామోగ్ర నక్రంబులన
జనితభ్రాంతి పరంపరోర్మికలఁ జం ♦ చద్భోగ సందీపితే

షణ్ణై వాలమహోఘసంకసయ సం ♦ సారాబ్ధిదాట న్జగ
జ్జనకా! సన్గృహఁబూను రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 88

శా. ఓలిన్బ్రాంచవిభూతికంబయిన స్థూ ♦ లోపాధిమృత్పిండమున్
బాలిన్గార్చకులాలురీతి భవమ ♦ న్బానెన్సదా త్రిప్పుచున్
వాలాయంబుగఁ గర్మసూత్రమున జ ♦ న్మసాప్తిఁ గల్పించె నీ
శా! లక్ష్మీధన! సాకు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 89

మ. దినమందు న్నిశియందు నిద్రలునవెం ♦ తేగోరవమ్ముద్ధినా
కొసరిన్ వోద్వహనుండెఁ గాంచె మదే ♦ మోంకాని కిర్మ్యానినా
ఘు లే ♦ రీతిన్ హరింతున్ జగ
జ్జనకా! కర్మలన్నీ రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 90

శా. నేను న్బెంపునుజెంద మూఢజనులు ♦ ర్వేన్దుష్టులం గొల్చుచున్
జేరెసేవింపఁగవారు దుష్క్రియలఁజే ♦ ర్మిన్జేసి యంతంబున
దాహార్తి న్గనవారె బద్ధగతులై ♦ యర్థింపఁగాఁజూతు "శ్రీ
శా! రక్షింపు" మటంచు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 91

మ. అనలంబందుజనించు ధూమమునసా ♦ యగ్నిప్రభల్మాయన
ట్లనయంబై హికబద్ధచిత్తజనవి ♦ ద్యాసంభవంబౌనవి
ద్యనుసద్విద్య యడంగియున్నయిక నా ♦ జ్ఞానమున్బాపి ర
క్షణసేయందగునయ్య రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 92

శా. శ్రీవా! భక్తజనప్రతోష! నినునే ♦ సేవించెద న్నామదన్
రాదాయెన్ దయ యింత నాపయినిఁ జే ♦ రందీసిరక్షింపఁగా
నేదిదిక్కిక నీవుదిక్కు సుతుపై [illegible] మాతండ్రి! క
ష్టా! దీనస్థితినుంటి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 93

మ. క్రమమొప్పారఁగ నేఁబవళ్లు సుఖదుః ♦ ఖంబుల్ మఱి న్బుణ్యపా
పములున్ మైత్రి విరోధభావములు నా ♦ ద్వంద్వంబులన్గొల్పి క
ర్మఋణసారజ్జుపుచేత దేహినిభవం ♦ బందీపుబంధించితో
యమలీభూతచిదాత్మ! రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 94

శా. ఘోరంబౌచు ఘనాఘనంబులను గా ♦ ర్కోఁ జీఁకటుల్ వ్యాపిఁకాం
తారంబందుఁజరించు పాంథునకు ను ♦ ద్యచ్చంచలాలీల నిం
పారన్మార్గముఁజూపెదో సనుభవం ♦ బన్దుర్గమారణ్యమీ
శాహార్ధిన్దొలింపు రత్నగిరివా ♦ సాసత్యనారాయణా. 95

మ. సలిలంబంచును భ్రాంతిఁజెంది మృగతృ ♦ ష్ణస్వష్టవైవ్యర్థంబుఁగా
నలయన్ లేళ్లు చరించుచందమున మా ♦ యారూపసంసారమం
దలిభోగంబుల కాసజెంది జనుఁడ ♦ త్యంతంబువర్తించి ని
ష్ఫలుఁడై దుఃఖముఁజెందు రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 96

శా. నామంబున్ గుణమున్ స్వరూపమును నా ♦ నావర్తనంబుల్పరిం
ఛ్రామా! యేజనుఁడేవిధిన్దలఁచి చి ♦ త్తంబందు నిన్గొల్చునన్
బ్రేమన్వానికి మోక్షమిచ్చెదవు నా ♦ భీతిన్దొలంగించి యో
స్వామీ! కావుమునన్ను రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 97

మ. దళితాంభోరుహమున్ గ్రహించుటకుమో ♦ దంబారలోఁజొచ్చి యు
జ్జ్వలశైవాలమృణాలపంకమయకా ♦ సారంబునన్ జిక్కు న
ట్లలతిన్ దుర్విషయప్రభూత బహురూ ♦ శావిద్ధ సంసారమం
దలయన్ జిక్కుచునుంటి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 98

శా. దేవా! నెవ్వఁడుకోఁబడ ల్పరమభ ♦ క్తిన్నిన్ను సేవించునో
భావంబందున నాతఁడీప్రకృతి సం ♦ బంధంబుచే లౌకిక
వ్యావృత్తిన్గొనినన్గులాలచక్రములా ♦ గంతంబునన్ద్యోఁడీ
శా! విశ్వాత్మక! వాఁడె రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 99

శా. నీకున్భక్తుఁడు ధర్మకర్త మదిని ♦ న్నేనమ్మి సద్వైభవా
నేకస్ఫూర్తినిఁదన్ప సజ్జనుల నా ♦ యీరంకెవంశాబ్ధి రా
కాకోకారియనంగ వర్ధిలెను వేం ♦ కట్రాయనిన్ బ్రోవుమ
య్యా! కారుణ్యమయాత్మ రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 101

శా. ప్రీతిన్నీపదభక్తిసక్తుఁడయి పృ ♦ థ్వీన్ హోత్రివంశోద్భవ
ఖ్యాతిన్వేంకటకృష్ణ సత్కవికృతం ♦ బై నట్టి యీగ్రంథమున్
చేతఃప్రీతిఁ బఠించువారి దయతోఁ ♦ జేపట్టి రక్షింతు నీ
శా! తృప్తిన్గలిగించి రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 101

మ. పరమేశా! జయమంగళం విమలభా ♦ వా! నీకిదే మంగళం
కరుణాత్మా! శుభమంగళం విబుధర ♦ క్షాకల్ప! సన్మంగళం
వరదా! సుస్థిరమంగళం నిగమవి ♦ ద్భావా! సదామంగళం
శరణంబున్గొనుమయ్య రత్నగిరివా ♦ సా సత్యనారాయణా. 102

శ్రీశ్రీసిరివేంకటసత్యనారాయణార్పితమస్తు.

సంపూర్ణము.

ప్రకటన.

ఏతత్కవి కృతంబులైన గ్రంథములు, వానిమూల్యములు.

	రూ	అ	పై
1. ప్రభావతీప్రద్యుమ్నము:—ఇది పింగళి సూరనార్యకృతంబగు ప్రబంధరాజంబు ననుసరించి నవరసభరిత శృంగార రసప్రధానంబుగ రచియింపబడిన యేడంకముల నాటకము. అత్యాశ్చర్యకరములైన యన్యాపదేశ భావగర్భిత వాక్యోపవాక్యంబులతోఁ గూడియుండును. ఇందున గ్రంథకర్త చిత్రపటంబుఁగలదు.	1	0	0
2. రోహిణీసుధాకరవిజయము.—యవన యామినీ వినోదంబుల (Arabian Nights Entertainments) ప్రిన్సు కేమరల్జమాను కథననుసరించి వ్రాయఁబడిన యేడంకముల నాటకము.	0	12	0
3. సుభద్రా[illegible]యము:—ఇది విజయవిలాసము ననుసరించి రచి[illegible] శృంగార నాటకము.	0	12	0
[illegible]దలి యాదిపర్వ[illegible] [illegible]ఁదు మత్స్య[illegible] [illegible]కథఁదీసి [illegible]టకము.	0	8	0

సత్యనారాయణ శతకము

13303